ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 19.08.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రానికి మంజూరు చేసిన యూరియాను రైతుల అవసరాల మేరకు వెంటనే సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కేంద్రాన్ని కోరారు.
2. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు - పెట్టుబడులు కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
3. ఇండి కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.
4. రాష్ట్రంలో ఫోటో జర్నలిస్టుల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

---------------------------

**CM-UREA**

రాష్ట్రానికి మంజూరు చేసిన యూరియాను రైతుల అవసరాల మేరకు వెంటనే సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈరోజు ఒక ప్రకటనలో తెలంగాణ ఎంపీలు ఇదివరకే కేంద్ర మంత్రుల వద్ద ఈ సమస్యను ప్రస్తావించారని, ఆమోదం పొందిన కేటాయింపులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి యూరియా తగినంతగా సరఫరా కాకపోవడంతో సమస్య తలెత్తిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యిందని, దీని వల్ల దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల కొరత

ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ అంశంపై కేంద్రానికి అనేక సార్లు లేఖలు రాశారని, కేంద్రం వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి ఆరోపించారు

**PN**

---------------------------

**యాదాద్రి భువనగిరి జిల్లా**

తెలంగాణ రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పోరాటం చేస్తాం" అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ భవనం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

----------------------

**ఇన్ఫ్రాస్ట్రక్చర్ & క్యాపిటల్**

రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు పెట్టుబడులు కీలకం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జాగ్రత్తగా వనరులను వినియోగించుకుంటూ ప్రాధాన్యత క్రమంలో వివిధ శాఖల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఇన్ఫ్రాస్ట్రక్చర్ & క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క లతో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సహజంగా రాబడికి, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా 1:3 వంతుల పద్ధతిన పనుల కేటాయింపు అనేది కొన్ని దశాబ్దాలుగా పాలనలో పాటిస్తున్న విధానమని తెలిపారు. అయితే గత పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం ఆదాయంతో, బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుండా కొన్ని శాఖల్లో 1:25

వంతున అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారని, ఫలితంగా నిధుల కొరతతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని అన్నారు. వివిధ శాఖల్లో నెలకొన్న ఆందోళనకర, అనారోగ్యకర పరిస్థితులను వివిధ శాఖల కార్యదర్శులు సరిచేయాలని ఉప ముఖ్యమంత్రి ఆయా శాఖల కార్యదర్శులను ఆదేశించారు.

**PN**

--------------------

**INDI – VP CANDIDATE**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ రోజు ఇండి కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి పేరును ప్రకటించారు. ఈ రోజు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖర్గే.... ఇది సైద్ధాంతిక యుద్ధమని, అన్ని ప్రతిపక్ష పార్టీలు అంగీకరించాయని, అందుకే తాము పోటీ చేస్తున్నామని అన్నారు. ఈ నెల 21న సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని కూడా తెలియజేశారు.

**BYTE KHARGE**

**NSD**

----------------------

**OFFICER TRAINEES**

ఇండియన్ ఫారిన్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలు ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి... 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారాలనే లక్ష్యంతో, దేశీయ అవసరాలకు అనుగుణంగా దౌత్య ప్రయత్నాలు ఉండాలని అన్నారు. భారత విదేశాంగ సేవలో చేరినందుకు అధికారులను అభినందిస్తూ, దేశ నాగరికత, శాంతి, అహింస, సంభాషణల విలువలను పాటించాలని అధికారులను రాష్ట్రపతి కోరారు.

**NSD**

---------------------

**నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద మరమ్మతు పనులు పూర్తిచేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి - అధికారులను ఆదేశించారు.

**పీటీసీ – నిర్మల్**

-----------------------

**ELECTROCUTED**

హైదరాబాద్ రామంతపూర్ లో విద్యుదాఘాత విషాదాన్ని మరువక ముందే ఈరోజు తెల్లవారుజామున పురానాపుల్ వద్ద గణేష్ విగ్రహం తరలిస్తుండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో ఇద్దరు మరణించారు. మరో వ్యక్తి గాయపడి చికిత్స పొందుతున్నాడు.

**PN**

-----------------------

**భట్టి విక్రమార్క**

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకుంటే అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి, వాటిని

తొలగించాలని, హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.

**పీఎస్**

------------------------

**ఫోటోజర్నలిస్టులు**

రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫి పోటీలలో విజేతలకు ఈ రోజు బహుమతి , నగదు పురస్కారం అందించే కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాలాన్ని బందించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫేర్లకే ఉంటుందని, ఈ ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫిడే అధికారికంగా నిర్వహిస్తునట్లు తెలిపారు.

**SB PONGULETI SRINNIVAS REDDY**

**PN**

--------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారుడు జీడీ రాజు చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయన్నారు.

**---------- బైట్ జీడీ రాజు ---------**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

----------------------------

## WEATHER

రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ఈరోజు అక్కడ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో రేపు ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉంది. గత 24 గంటల్లో ములుగు, కుమరం భీమ్, ఆదిలాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి.

**PN**

**----------------------**



**PHOTOGRAPHY:** Information & Public Relations Minister Ponguleti Srinivasa Reddy said steps will be taken to enhance professionalism among photojournalists

in Telangana. The Minister was speaking as the chief guest at the World Photography Day celebrations today organised by the State Information and Public Relations Department in Hyderabad. He presented prizes and cash awards to the winners of the photography competitions held on the occasion. In his address, Ponguleti said photographers alone have the unique power to capture time and preserve sweet memories. Citing the assassination of former Prime Minister Rajiv Gandhi, he recalled how the killers were identified with the help of photographs taken at the scene. This year, 94 participants submitted 744 entries across five categories Rythu Bharosa, Indiramma Illu, Cheyutha, Rajiv Yuva Vikasam, and General. A panel of experts selected the winners, with eight prizes awarded in each category. Winners received cash prizes, shawls and mementos from Minister Ponguleti. MIDDAY(**SB) 13**

**BHATTI:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka directed officials to ensure good road connectivity from capital city to district and mandal headquarters as it would not only improve public transport but also attract industries to rural areas. He said this would create new employment opportunities. The Committee of Ministers on Infrastructure and Capital Works met at the State Secretariat today under chairmanship of Mallu Bhatti Vikramarka. Ministers Komatireddy Venkat Reddy, Uttam Kumar Reddy, D Sridhar Babu, and Seethakka participated in the meeting along with Chief Secretary Ramakrishna Rao. They stressed that better rural infrastructure could balance economic growth between the State capital and the districts while enabling part-time farming alongside industrial expansion. Komatireddy Venkat Reddy underlined the need to speed up projects under the Hybrid Annuity Model (HAM) to ensure safe roads within three years. PN 12

**INDI-VP CANDIDATE:** Congress President Mallikarjun Kharge today announced Former Supreme Court Judge B Sudershan Reddy as the candidate for the Vice-Presidential election from the INDIA bloc. Announcing the decision at a press conference in New Delhi this afternoon, Kharge said that all opposition

parties agreed that it is an ideological battle and that is why they are contesting. Congress President also informed that Mr Reddy will file his nomination on 21st of this month.**BYTE-KHARGE NSD 6**



**WEATHER:** The Meteorological Centre today issued a red alert stating that very heavy to extremely heavy rainfall is likely to occur at isolated places in Komaram Bheem Asifabad district of State during the next 24 hours. In its daily weather report, the Met Office said heavy to very heavy rainfall is expected at isolated places in the Adilabad and Mancherial districts during the same period. Heavy rainfall is also likely at isolated places in Nirmal, Jagtial, Peddapalli, Jayashankar Bhupalapally, Mulugu, and Kamareddy districts. Similar weather conditions are likely to prevail in Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, and Mahabubabad districts tomorrow. During the last 24 hours, heavy to very heavy rainfall was recorded at isolated places in Mulugu and Kumaram Bheem districts, while heavy rainfall occurred at isolated places in Adilabad, Kamareddy, and Mancherial districts. PN 12

**PONNAM:** State BC Welfare Minister Ponnam Prabhakar today said elaborate arrangements were being made for the smooth conduct of the 11-day Ganesh festival in Hyderabad. Reviewing the arrangements for the festival, Prabhakar, who is Hyderabad in-charge Minister, called upon the officials of various departments, especially the police, municipal, electricity and R&B among others to ensure proper coordination for making all the arrangements. The Minister said State government would make all arrangements for the festival as it is the biggest celebration taking place in the State capital. PN 8

**T-FIBER:** Chief Minister Revanth Reddy instructed officials to submit a comprehensive report on present status of the execution of T-Fiber works and action plan to complete the works expeditiously. He held a review of the T- Fiber works at his residence in Jubliee hills yesterday night. He ordered the officials to

issue notices to contract companies which carried out TFiber works and sought a report on progress of the works. The officials were also instructed to review performance of the company and number of employees working in T Fiber.DESK7

**OFFICER TRAINEES:** Indian Foreign Service Officer Trainees today called on President Droupadi Murmu at Rashtrapati Bhavan. Addressing officers, President said country's diplomatic efforts should be closely aligned with its domestic needs and with objective of becoming Viksit Bharat by 2047. Congratulating officers for joining Indian Foreign Service, the President urged officers to carry with them values of the country's civilization wisdom - peace, pluralism, non-violence and dialogue.NSD



**CM-UREA:** Chief Minister Revanth Reddy urged Centre to immediately supply urea to farmers as per sanctioned requirement. In a statement today, Chief Minister said MPs from Telangana had already raised the issue with Union Ministers, highlighting problems caused by inadequate supply of urea to State despite approved allocation. The Chief Minister pointed out that although 8.30 lakh metric tonnes of urea had been allocated to Telangana for the current Kharif season, only 5.32 lakh metric tonnes had been supplied so far, leaving a shortfall of nearly 3 lakh metric tonnes and causing hardship for farmers. He further stated that State Agriculture Minister Thummala Nageshwara Rao had also written multiple times to Centre on the issue. He alleged discrimination by the Centre. PN 10

**BRS:** A delegation of BRS leaders met Union Minister of State for Personnel Jitendra Singh and lodged a formal complaint against Civil Supplies Commissioner DS Chauhan and Hyderabad District Collector D Hari Chandana for making false, misleading and politically motivated statements at a government function to favour ruling Congress government. During distribution of ration cards in Hyderabad on August 1, both officials claimed that ration cards were denied under previous BRS

regime but were being provided under the present Congress rule. They said the comments violated the AIS Conduct Rules. DESK 8

**<u>ELECTROCUTED:</u>** A day after the Ramanathapur electrocution tragedy, two more persons were killed in Hyderabad when a Ganesh idol being transported from Laxmi Nagar to Puranapul came in contact with high-tension wires in Bandlaguda in the early hours of today. The victims, identified as Tony, 21 and Vikas, 22, died on the spot, while their friend Akshay, 23 sustained injuries and is undergoing treatment. Officials of Electricity Department denied any negligence on their part. Meanwhile, Deputy Chief Minister Bhatti Vikramarka directed officials to remove cable wires attached to electricity poles immediately. He held a meeting with electricity department officials on the frequent electrocution accidents leading to deaths. He also directed officials to disconnect those illegal electrical lines. He asked officials to expedite underground electricity cable works. He also asked officials to act sternly on illegal electricity connections across the State. PN 12



**<u>PM- SHUKLA :</u>** Prime Minister Narendra Modi has highlighted the need to build a large pool of astronauts in India to lead future missions. Modi made this statement while interacting with Group Captain Shubhanshu Shukla in New Delhi yesterday. He remarked that India now has two major missions ahead, Bharat Space Station and Gaganyaan. The Prime Minister emphasized that Shukla's experience would be of great value in these upcoming endeavours.**(S/B- PM MODI)**Responding to the Prime Minister, Mr. Shukla said that this achievement is a major success for the country. **(S/B - SHUKLA) NSD**

**<u>TGHRC:</u>** The Telangana Human Rights Commission (TGHRC), headed by Chairperson Dr. Justice Shameem Akther, has taken suo-motu cognizance of the

tragic electrocution incident during the Krishna Janmashtami Shobha Yatra at Ramanthapur on Sunday midnight. Six people lost their lives and several others suffered injuries in the incident. The Commission directed the TGSPDCL Chairman and Managing Director to submit a comprehensive report by September 22. PN

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy urges Centre to immediately supply urea to farmers as per sanctioned requirement
2. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka directs officials to ensure good road connectivity from capital city to district and mandal headquarters to attract industries to rural areas.
3. Congress President Mallikarjun Kharge announces Supreme Court former Judge B Sudershan Reddy as candidate for Vice-Presidential election from INDIA bloc.
4. Information & Public Relations Minister Ponguleti Srinivasa Reddy says steps to be taken to enhance professionalism among photojournalists. Today is World Photography day.

**ORDER** – CM UREA – BHATTI – INDI VP - PM SHUKLA

**BREAK** – OFFICER TRAINEES - ELECTROCUTED – TGHRC - – PHOTOGRAPHY – PONNAM - WEATHER – BRS- OTHER ITEMS IF ANY...